# సీఎం కేసీఆర్‌తోనే సింగరేణి మనుగడ



గోదావరిఖని ఐ కార్మికులతో ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, అక్టోబర్ 20: బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌తోనే సింగరేణి మనుగడ సాధ్యమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆర్జీ–1 జీడీకే–2ఏ గని వద్ద ప్రజా అంకిత యాత్ర చేపట్టారు. గని ఆవరణలో అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అవినీతి, అక్రమా ల మూలంగానే తమ అనుయాయులకు నిబంధనలకు విరుద్ధంగా బొగ్గు బ్లాకులు కేటాయిండంతో బీజేపీ ప్రభుత్వం 2014లో ఎంఎండీఆర్ యాక్ట్ పెట్టిందని ఆరోపించారు. సింగరేణి గనుల ప్రైవేటీకరణకు తెరలేపి కార్మికులకు నష్టానికి కారణమైన కాంగ్రెస్, బీజేపీ పార్టీలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ గత ప్రభుత్వాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగ హక్కును కారుణ్య నియామకాల పేరిట పునరుద్ధరించారన్నారు. ఏటా లాభాల వాటా పెంచుతున్నారన్నారు. టీబీజీకేఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, కనకం శ్యాంసన్, వడ్డెపల్లి శంకర్, శేషగిరి ఉన్నారు.

**కేసీఆర్ పాలన దేశానికి ఆదర్శం**

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 20: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన దేశానికి ఆదర్శమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం ఎల్కలపల్లి గేట్‌కు చెందిన ఆడెపు శంకర్ బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే శంకర్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమానికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు జరుగుతున్నాయన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కెంగ్లర మల్లయ్య, పల్లే శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



నృత్య ప్రదర్శన ఇస్తున్న కళాకారిణులు

## గజ్జె పూజ... నృత్య హారతి

కోల్‌సిటీ, అక్టోబర్ 20: గోదావరిఖనిలో మొట్ట మొదటిసారిగా ఉజ్వల నృత్యఖని ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం గజ్జె పూజ... నృత్య హారతి మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిం చారు. అకాడమీ నిర్వాహకురాలు, అంతర్జాతీయ కూచిపూడి కళాకారిణి గుమ్మడి ఉజ్వల సారథ్యం లో ఉదయం స్థానిక శ్రీ కోదండ రామాలయంలో గజ్జెపూజ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. అకాడమీలో శిక్షణ పొందిన చిన్నారుల మువ్వల సవ్వడి కళాభిమానులను మంత్ర ముగ్ధుల్ని చేసింది. సంప్రదాయ, శాస్త్రీయ కూచిపూడి రంగానికి జీవం పోసేలా కళాకారుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ప్రముఖ నాట్యగురువు మేదరి నర్సయ్య పూజ లు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారిణి ఉజ్వల చిన్నారులకు గజ్జె పూజ చేయించి నృత్యాలను ప్రదర్శించారు. అనంతరం నాట్య గురువు చిన్నారులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. జవహర్‌నగర్ జయ దుర్గాదేవి ఆలయంలో నాట్య హారతి మహోత్సవం వైభవంగా సాగింది. కళాకారుల కూచిపూడి నృత్యాలు అబ్బురపరిచాయి. కార్పొరేటర్ ఇంజపురి పులేందర్, కళాకారులు, అమ్మవారి భక్తులు ప్రదర్శనను వీక్షించారు.

# టౌన్‌షిప్‌లో బొమ్మల కొలువు వేడుకలు

జ్యోతినగర్, అక్టోబర్ 20: దసరా ఉత్సవాల్లో భాగంగా ఎన్టీపీసీ దీప్తి మహిళా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం టౌన్‌షిప్‌లోని దీప్తి మహిళా సమితి ప్రాంగణంలో బొమ్మల కొలువు వేడుక నిర్వహించారు. దేవతా మూర్తులు, ఇతర బొమ్మలను పెట్టి పూజించారు. అనంతరం బాలభవన్ చిన్నారుల భజన, నృత్యప్రదర్శన అలరింప చేసిం ది. ఈ వేడుకకు దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు చిన్మయిదాస్ హాజరై వేడుకలో పాల్గొని మాట్లాడారు. బొమ్మల సృజనాత్మకత, సంప్రదాయం, విశిష్టతను కొనియాడారు. ఇక్కడ దీప్తి మహిళా సమితి, బాలభవన్ సభ్యులు ఉన్నారు.




బొమ్మల కొలువులో పాల్గొన్న మహిళలు

# కార్మికుల ఖాతాల్లో లాభాల వాటా

గోదావరిఖని, అక్టోబర్ 20: సింగరేణి కార్మికులకు 2022–23 ఆర్థిక సంవత్సరానికి గానూ సంస్థ సాధించిన లాభాల్లో నుంచి 32 శాతం వాటాను యాజమాన్యం కార్మికుల ఖాతాల్లో శుక్రవారం జమ చేసింది. వాస్తవంగా ఈనెల 21న లాభాల వాటాను కార్మికుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిప్పటికీ ఒక రోజు ముందుగానే చెల్లించడం విశేషం. సింగరేణి కార్మికులకు 16న లాభాల వాటాను జమ చేయడానికి యాజమాన్యం నిర్ణయించి సర్క్యులర్ జారీ చేసింది. ఎన్నికల కోడ్ నిబంధనలు అడ్డు వస్తాయనే కారణంతో యాజమాన్యం కొంత వెనుకడుగు వేసింది. యాజమాన్యం ఎనర్జీ విభాగం అధికారులు కమిటీగా ఏర్పడి చెల్లింపుల అంశానికి సంబంధించి ఎన్నికల అధికారులకు విన్నవించారు. కోడ్ పరిధిలోకి రాదని చెప్పడంతో లాభాల వాటా చెల్లింపులకు అవకాశం ఏర్పడింది. 21న కార్మికుల ఖాతాల్లో దసరా అడ్వాన్స్ 25వేలు కూడా చెల్లించడానికి నిర్ణయించారు. యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడంతో లాభాల వాటా, దసరా అడ్వాన్స్‌లను చెల్లిస్తున్నదని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి తెలిపారు.

# ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 20: స్వేచ్ఛ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి తెలిపారు. ఈ మేరకు సీపీ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు రామగుండం పోలీసు కమిషనరేట్‌లో పోలీసు అధికారులు రెవెన్యూ, ఎక్సైజ్, అటవీ, వాణిజ్య పన్నులు, రవాణా శాఖలతో కలిసి ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకున్నట్లు తెలిపారు. ఓటర్లను ప్రలోభాగాలకు గురిచేసే ఎలాంటి వస్తువులు సరఫరా చేయకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ గురించి సీపీ వివరించారు. ఈ నెల 9 నుంచి వచ్చిన ఎన్నికల నోటిఫికేషన్ నుంచి ఇప్పటి వరకు రూ.3,17,23, 770.75 కోట్ల విలువైన బంగారం, వెండి, నగదు, మద్యం, బెల్లం, పట్టిక, గంజాయిని రామగుండం కమిషనరేట్ పోలీసులు స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. 438 కేసుల్లో 1,393 మందిని పలు సెక్షన్స్ కింద బైండోవర్ చేశామని వివరించారు. కమిషనరేట్ పరిధిలో 35 మందికి ఆయుధాల లైసెన్స్ కలిగి ఉండగా 30 మంది ఆయా ఠాణాల్లో తమ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు వెల్లడించారు. ఎల్‌డబ్ల్యూ ప్రభావిత ప్రాంతాలు, క్లిష్టమైన పోలింగ్ లోకేషన్ ఉన్న ప్రాంతాల్లోని ప్రజలు ఓటు హక్కు వినియోగంపై అవగాహన చర్యలు తీసుకుంటున్న తెలిపారు. మోడల్ ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై సీ విజిల్ యాప్ ద్వారా ప్రజలు ఫిర్యాదు దాఖలు చేసినట్లయితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



బల్దియా కార్యాలయంలో బతుకమ్మ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, అధికారులు

# రామగుండం బల్దియాలో బతుకమ్మ వేడుకలు

కోల్‌సిటీ, అక్టోబర్ 20: రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. సద్దుల బతుకమ్మ పురస్కరించుకొని కార్యాలయం ఆవరణలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు ఇచ్చిన వాయినాన్ని స్వీకరించారు. ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను అందజేశారు. కమిషనర్ నాగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్, ఎస్ఈ చిన్నారావు, ఈఈ సుచరణ్, మెప్మా పీడీ రజనీ, సీవోలు, ఆర్పీలు పాల్గొన్నారు.

## అమ్మవారి ఉత్సవాల్లో డైరెక్టర్

గోదావరిఖని, అక్టోబర్ 20: దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సింగరేణి ఆర్జీ–1 జీడీకే–11, 5వ గనులు, ఏరియా హాస్పిటల్‌లో శుక్రవారం చండీహోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింగరేణి డైరెక్టర్ డీ సత్యనారాయణ, ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం డైరెక్టర్‌ను సత్కరించారు. అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమం లో ఇంజనీర్ రామ్మూర్తి, డీజీఎం మదన్‌మోహన్, ఏజెంట్లు చిలక శ్రీనివాస్, చంద్రశేఖర్, కిరణ్‌కుమార్, నెహ్రూ ఉన్నారు.

**సరస్వతీదేవి అవతారంలో అమ్మవారు**

గోదావరిఖని టౌన్, అక్టోబర్ 20 : సింగరేణి ఏరియా పవర్‌హౌస్ దుర్గా ఆలయంలో అమ్మవారు సరస్వతి దేవీ అవతరంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ కుటుంబ సమేతంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. బతుకమ్మ, దసరా వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని, కార్మిక కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు నాగేశ్వరరావు, శివనారాయణ, దుర్గాప్రసాద్,రమేశ్, వెంకటేశ్, రవీందర్, సత్యనారాయణ, ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

## యంత్రాలు ప్రారంభం

గోదావరిఖని, అక్టోబర్ 20: స్థానిక సింగరేణి ఏరియా దవాఖానలో అనస్తీషియా వర్క్ స్టేషన్, 2డీ, ఈకో కలర్ డాప్లర్ యంత్రాలను డైరెక్టర్ సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. కార్మికులకువైద్య సదుపాయాలు కల్పించడంలో ఖర్చుకు వెనుకాడకుండా కొత్త యంత్రాలను కొనుగోలు చేశామని చెప్పారు. కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జీఎం చింతల శ్రీనివాస్, అధికారులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

CHANGE OF NAME

★I, MITTAPELLI THIRUPATHI, S/o. Malla Reddy, R/o. 5-2, Pathipaka, Dharmaram, Peddapalli, TS. Changed My Name as MITTAPELLI THIRUPATHI REDDY, S/o. Malla Reddy.
NT-320790

CHANGE OF NAME

I, AMBALA SANTHOSHA (New Name), previously called A. SANTOSHINI (Old Name), and resident of H.No. 2-186, Godisala Village, V Saidapur Mandal, Karimnagar Dist.- 505 468, Telangana State, India and solemnly declare.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194